తపస్య సంవత్సరము 17.06.2015

## సంపూర్ణ సమర్పణత - 3

**1. స్వమానము –** నేను నిశ్చింత చక్రవర్తిని.

– ఎవరి కోసమైతే ఆలోచించడం కూడా భగవంతుడే చేస్తున్నారో... ఎవరి అదృష్టాన్ని స్వయంగా భాగ్యవిధాతయే నిర్మిస్తున్నారో... ఎవరి సహచరుడిగా భగవంతుడే ఉన్నారో... అటువంటి వారు ఏ విషయంలోనైనా చింతించగలరా... ! అటువంటి ఆత్మలు ఎంత నిశ్చింతగా మరియు చింత లేకుండా ఉంటారు...!!

**2. యోగాభ్యాసం –**

1. నేను నిశ్చింత చక్రవర్తిని... ఈ స్వమానంలో ఉండి ఆలోచించండి – నాకు ఎవరు తోడుగా ఉన్నారు, ఎవరు నా చేయిని పట్టుకున్నారు... ఎవరి చేయి నా శిరస్సుపై ఉంది... ఇలా చింతన చేస్తూ సదా నషాలో ఊగుతూ ఉండండి. రోజంతటిలో కనీసం 10సార్లు ఈ స్వమాన నషాలో ఉండండి.
2. సర్వశక్తిమంతుని ఛత్రఛాయ నా తలపై ఉంది... వారి ఛత్రఛాయలో నేను సదా సురక్షితంగా, నిశ్చింతగా ఉన్నాను...
3. **భగవంతుని పేరు మీద ఉత్తరం –** ఈ వారం మనం రోజూ బాబాకు ఒక ఉత్తరాన్ని వ్రాసి మనలోని **అన్ని భారాలను, సమస్యలను వారికి అర్పించి**, మన మనసులోని ఉత్సాహాన్ని కూడా వ్రాద్దాము. ఏ పురుషార్థమును చేయదల్చుకున్నాము... ఇలా అన్ని విషయాలను బాబాకు వ్రాయాలి...

**3. ధారణ - నిశ్చింత జీవితము**

– **'బాప్‌దాదాకు చింత ఇచ్చేయండి మరియు నషాను తీసుకోండి' – శివ భగవానువాచ**

– ఎవరైతే డ్రామా యొక్క నిశ్చితమైన విధిని తెలుసుకుని నిశ్చింతగా ఉంటారో వారే సత్యమైన జ్ఞాని. అందుకే అంటారు, 'జరగరానిది ఏమి జరిగిందని చింతిస్తున్నావు...' అని.

– చింత చితితో సమానము, అది మనలోని అన్ని శక్తులను కాల్చి బూడిద చేసేస్తుంది.

**4. స్వచింతన -**

– నాలో ఎక్కడెక్కడ 'నాది' అన్నది వస్తుంది?

– 'నాది' అన్నదాని వల్ల నష్టాలు ఏమిటి?

– 'నాది' అన్నదానిని 'నీది' లోకి ఎలా పరివర్తన చెయ్యాలి? 'నాది'ని ఎలా సమర్పణ చెయ్యాలి?

ఉదా:– నా పరివారం కాదు, నీ (బాబా) పరివారము. నా సమస్యలు కావు, నీ (బాబావి) సమస్యలు.

**5. తపస్వీకుల కొరకు –** ప్రియమైన తపస్వీకులారా! మనం వినాశనకాలం వైపుకు పయనమవుతున్న కొద్దీ పరిస్థితులు మరింత హీనంగా తయారవుతూ ఉంటాయి. సమస్యలు వికరాల రూపాన్ని ధరిస్తున్నాయి. లోకులు కష్టాల ఊబిలో త్రాహి-త్రాహి అని అంటున్నారు. కావున ఇప్పుడు మనం ఈశ్వరీయ నషాలో ఉంటూ మన స్థితిని అచలంగా, నిశ్చలంగా తయారు చేసుకోవాలి తద్వారా మనం అందరినీ భయము మరియు చింతలనుండి ముక్తి చెయ్యగలగాలి. పూర్తి ప్రపంచం మన వైపు దాహార్తితో చూస్తుంది. ఇప్పుడు మనం హద్దులనుండి బయటకు వచ్చి అనంతమైన సేవలో మునిగి ఉండాలి.